విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 05, మే -2025 4 పేజీలు

రావిగుంటపల్లిలో పిడుగు పడి తాటిబోయిన చిన్నయ్య మృతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని బొజ్జనపల్లి పంచాయతీ పరిధిలోని రావిగుంటపల్లిలో ఆదివారం సాయంత్రం అకాల వర్షం, విపరీతంగా గాలులు వీచాయి. పిడుగు పడి రైతు తాటి బొయిన చిన్నయ్య (35) మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీస్ ఏఎస్ఐ వేంకటేశ్వరరావు ఘటనా స్థలానికి చెరుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా మైదానాన్ని నిర్మిస్తాం

విఆర్‌సిని పరిశీలించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నగరంలోని నిరుపేదలకు ఉన్నత స్థాయివిద్య అందించటమే ధ్యేయంగా విఆర్‌సి స్కూల్‌ను పునః ప్రారంభిస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.ఆదివారంసాయంత్రం మంత్రి నారాయణ విఆర్‌సి పాఠశాల పునర్నిర్మాణపనులను కమిషనర్ నందన్‌తో కలిసి పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలనుతొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా పాఠశాల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరంపాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు.మొదటి సంవత్సరంలో వేయి మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు,భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద దించుతామన్నారు. ఆవిధంగా వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు.

బుచ్చి మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రజావసరాల కోసం తేజో డెవలపర్స్ సౌజన్యంతో చేపట్టిన మార్కెట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. 68 షాపులతో నిర్మిస్తున్న బుచ్చి పట్టణ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదివారం పరిశీలించారు. జూన్ నాటికి షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ ఆక్రమణల తొలగింపునకు సంబంధించి పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానమిస్తూ ప్రజలకు యిబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు బత్తుల హరికృష్ణ, సూరా శ్రీనివాసులు రెడ్డి, మోర్ల మురళి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్సవాల

ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఈ నెల 8 వతేది నుండి 14వ తేది వరకు జరుగు బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు అలయ కమిటీ ఘనంగా ఏర్పాట్లు చేపట్టింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దర్శనమిస్తున్నారు.తెలంగాణ, ఆంధ్ర నుంచి వేలాది మందిభక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశముంది. 8వ తేదీన గోనుపల్లి నుండి ఉభయ దేవేరులతో కలిసి పెంచలకోనకి చేరుకుంటారు, సాయంత్రం సాయినాధిపతి ఉత్సవం, 9వతేదీన తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహరణం,10వ తేదీన హంస వాహనసేవ, హనుమంతసేవను ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే 11న నరసింహజయంతి పురస్కరించుకొని సింహ వాహన సేవ, రాత్రి బంగారు గరుడసేవ నిర్వహిస్తారు. తమ ఇష్ట దైవం నరసింహుని దర్శించుకొని మొక్కులు తీర్చు కోనెందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. 12వ తేదీన స్వామివార్ల కల్యాణోత్సవం, రథోత్సవం, గజవాహన సేవ, 13న వసంతోత్సవం, చక్రస్నానం, తెప్పోత్సవం, అశ్వవాహన సేవ, ధ్వజారోహరణం కార్యక్రమాలను నిర్వహిస్తారు. 14వ తేదీన పెంచలకోన నుండి ఉత్సవ మూర్తు లతో కలిసి గోనుపల్లికి చేరుకుంటారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేలా ఆలయ ఫెస్టివల్‌కమిటి చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో పరిశీలించారు.

సైదాపురంలో క్వార్జ్ అక్రమ రవాణా : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి పార్టీ పీఏసీ మెంబర్ పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ సైదాపురం మండలంలో జరుగుతున్న క్వార్జ్ అక్రమ రవాణా సంబంధించి తీవ్రంగా ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలైన తర్వాత గత 10 నెలల కాలంలో వ్యక్తిగత పనుల నేపథ్యంలో కొంత దూరంగా ఉండడం జరిగింది. ఈ కాలంలో చాలామంది చాలా రకాలుగా ప్రచారం చేశారు. అనిల్ రాజకీయాలకు దూరంగా ఉన్నాడు, కష్టకాలంలో పార్టీని వదిలేశాడు, జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడలేదనే వదంతులు ప్రచారం చేశారు. పార్టీ పట్ల నా చిత్తశుద్ధి ఏమిటో వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలుసు, ఎన్ని కష్టాలు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని వదిలే ప్రసక్తే లేదు.ఎన్నికల తర్వాత రెండు మూడు నెలల పాటు అనిల్ కుమార్ యాదవ్ క్వార్జ్ దోచేసారని,వేల కోట్లు సంపాదించుకున్నారని నా మీద అనేక వదంతులు ప్రచారం చేసినప్పటికీ మౌనంగా ఉన్నాను. మా జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి పై కూడా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరికి తమనిర్దోసిత్వాన్ని నిరూపించుకోవడానికి న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు ఉంటుంది, అదేవిధంగా మా అధ్యక్షులు వారు కూడా న్యాయస్థానాల్లో పోరాడాలని నిర్ణయించుకుని దూరంగా ఉన్నాను.దానికి భయపడ్డారని, పారిపోయాడని మాట్లాడడం తగదు. అక్రమ మైనింగ్ సంబంధించి ఈ ప్రభుత్వం రాకమునుపే అక్రమమైన జరిపే కొన్ని కంపెనీలపై గత ప్రభుత్వం దాదాపు 250 కోట్లు ఫైన్ వేయడం జరిగింది. ఆ ఫైన్ కలెక్ట్ చేసుకోవలసిన బాధ్యత మైనింగ్డిపార్ట్మెంట్ మీద ఉంటుంది. ఈ ప్రభుత్వం వచ్చాక మైనింగ్ మొత్తాన్ని ఆపడం జరిగింది. మైనింగ్ సంస్థలు అన్నిటి మీద ఎంక్వయిరీ వెయ్యాలని చెప్పింది.ఎంక్వయిరీ రిపోర్ట్ వెళ్ళిన తర్వాత ఫైన్ వేయని కంపెనీలను ఓపెన్ చేయకుండా ఫైన్ వేసిన కంపెనీ తిరిగి ఓపెన్ చేయడం జరిగింది. దాదాపు 250 మైన్ల లో 100 యాక్టివ్ మైన్లు ఉంటే వాటిని ఓపెన్ చేయకుండా గతంలో ఫైన్ వేయబడిన 30 మైన్లను మాత్రమే ఓపెన్ చేయడం జరిగింది.గతంలో అక్రమ మైనింగ్ జరిగిందంటూ కాకాని గోవర్ధన్ రెడ్డిపై కేసులు పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు జిల్లాలో జరిగే అక్రమ మైనింగ్ పై నోరెత్తడం లేదు.గత ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ జరిగిందని చెబుతున్న ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంలో మైనింగ్ ద్వారా 150 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వస్తే ఈ ప్రభుత్వంలో 30 కోట్లు కూడా రావడం లేదు. పార్టీలకు అతీతంగా మీడియా మైనింగ్ జరిగే సైదాపురం మండలానికి వెళ్లి గత ప్రభుత్వంలో మైనింగ్ జరుగుతున్నప్పుడు అక్కడ రైతులకి, కూలీలకిఎటువంటిప్రయోజనాలుదక్కాయి.ఈ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ప్రయోజనం జరుగుతుంది కూలీలకి ఏమాత్రం పని దొరుకుతుంది అనేది ఎంక్వయిరీ చేస్తే ఈ ప్రభుత్వంలో జరుగుతున్నది ఏంటో మీకే తెలుస్తుంది. మీరు మైనింగ్ ఆపేసిన సుమారు 80 కంపెనీలు ద్వారా ఎన్ని కుటుంబాలు వీధిన పడ్డాయి,ఎంతమంది ఉపాధి కోల్పోయారు, అదే మైనింగ్ జరిగి ఉంటే ఎంతమంది కూలీలకు పని దక్కేది, ఎంతమంది లారీ యజమానులు, లారీ డ్రైవర్లు క్లీనర్లు,అవి తిరిగే దారుల్లో చిరు వ్యాపారులు, పెట్రోల్ బంకులు ఇలా ఎంతమందికి ఉపాధి దక్కేది మీరే ఆలోచించాలన్నారు.

క్రీడల అభివృద్ధికి కూటమి పెద్దపీట

శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంటు ప్రారంభోత్సవానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.సునీతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి శాప్ ఛైర్మన్ ప్రసంగిస్తూదేశంలోనే అత్యుత్తమంగా ఏపీస్పోర్ట్స్‌పాలసీ నిరూపొందించాం. ప్రణాళికాబద్ధంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా క్రీడాప్రోత్సాహకాలు భారీగా పెంచడం జరిగింది. క్రీడల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైన విద్యాశాఖమంత్రినారా లోకేష్‌స్కూల్ స్థాయి నుంచే క్రీడల్లో రాణించేలా నారా లోకేష్ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. క్రీడాకారుల ప్రయోజనాలపై సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ రిజర్వేషన్ 3శాతం అమలుకు జీఓ జారీ చేసి మరోసారి క్రీడల పట్లఆయనకున్నచిత్తశుద్ధినినిరూపించుకున్నారు. స్పోర్ట్స్ కోటా 3శాతం అమలుతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖలతో సహా యూనిఫామ్ సర్వీసులన్నిటిలోనూ రాత పరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయి. గతంలో 29 క్రీడలకు మాత్రమే స్పోర్ట్స్ రిజర్వేషన్ వర్తించేది. 3శాతం అమలుతో ఏపీలో 68 క్రీడలకు రిజర్వేషన్ వర్తిస్తుంది. ముఖ్యంగా గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన 10 సంవత్సరాల్లోపు మాత్రమే క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరిమితి ఉండేది. ప్రస్తుతం విడుదలైన మార్గదర్శకాలతో స్పోర్ట్స్ రిజర్వేషన్‌కు కాలపరిమితి లేదు. 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను అమలు చేయడం వల్ల క్రీడాకారులకు ప్రభుత్వ కొలువుల్లో మెరుగైన అవకాశాలు లభించే అవకాశాలు పెరిగాయి. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ అవకాశాలను కూటమిప్రభుత్వంకల్పిస్తుంది. క్రీడాకారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు వారికి జీవితభద్రతను కల్పిస్తున్నాం. ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం కూడా చేయలేని సాహసాన్ని కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 35 ఏళ్ల క్రితం స్వర్గీయ ఎన్టీఆర్ దృష్టికి క్రీడాకారులు తీసుకొచ్చిన విజ్ఞప్తిని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల పరిశీలనలో పెట్టగా వారి సహకారంతో క్రీడాకారుల కలను సాకారం చేశాం. క్రీడాకారులు 35 ఏళ్లుగా కోరుతున్న కోరికను సీఎం నెరవేర్చుతూ స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం. దీని కారణంగా ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో రాష్ట్ర వ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత లభిస్తుంది. కాబట్టి క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమంగా రాణించాలి. రాష్ట్ర, దేశ గౌరవాన్ని పెంపొందించాలి అని అన్నారు.

మంత్రి ఆనం ఎంపీ వేమిరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉదయగిరి :వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, ఆదివారం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఘనంగా సన్మానించారు. ఆదివారం వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా అత్యంత సుందరంగా నిర్మించిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడికి వెళ్లే క్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వారందరికీ స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సాదర స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో కొద్దిసేపు ముచ్చటించుకుని అనంతరం శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కాకర్ల వెంకట్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, దాట్ల కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

పెద్దిరెడ్డిపల్లిలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జిల్లా ప్రజలకు సేవలందించడమే విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "వి పీ ఆర్ అమృత ధార" కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర కంచర్ల శ్రీకాంత్ తదితరులు తో కలిసి ఆయన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతంలో ప్రజల దాహార్తి తీర్చేందుకై తమ విపిఆర్ ఫౌండేషన్ ఇప్పటి వరకు 30 వాటర్ ప్లాంట్లు చేశామని పెద్దిరెడ్డిపల్లిలో 31వదన్నారు. ప్రజలకు తన వంతు సహాయం చేసేందుకు విపిఆర్ ఫౌండేషన్ నెలకొల్పినట్లు ఎంపి వేమిరెడ్డి వెల్లడించారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో సమన్వయం చేసుకుంటూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధికి పాటు పడతామన్నారు. వరికుంటపాడు మండలంలో ఇది ఐదవ వాటర్ ప్లాంట్ అన్నారు. ఫౌండేషన్ సేవలు ఇలాగే కొనసాగిస్తూ మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా పోతేగుంట సేవలు విస్తృతం

క్రీడల్లోనూ గీత ప్రశంసలు జల్లు కురిపిస్తున్న పెద్దలు

విశాలాంధ్ర -మనుబోలు:ఒకే కుటుంబంలో ఒకరైన విద్యావంతులైనచో ఆ యొక్క కుటుంబము ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుంది ఇదే కోణంలో మన నిరక్షరాశితను పూర్తిగా నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది. విద్య అనేది ప్రతి మానవానికి గుండె లాంటిదే మల్లికార్జునుడు చిల్లకూరు గురుకుల పాఠశాల యందు 1987లో 9వ తరగతి చదువుతున్న సందర్భంగా నెల్లూరు జిల్లాకు సంబంధించిన చెన్నూరు హైస్కూల్ జోన్ నందు జరిగిన ఆటల పోటీలలో లాంగ్ జంప్ నందు ప్రథమ స్థానము కబడ్డీలో మొదటి స్థానము 200 మీటర్స్ లో సెకండ్ స్థానము ఈ మూడు ప్లేస్లలో మెడల్స్ ను సంపాదించి టిడిపి నాయకులు డెగా నరసింహ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మరియు విజయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లను అందుకోవడమైనది. అప్పటినుంచి ఇప్పటివరకు స్పోర్ట్స్ నందు పట్టువిడాలెదు ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథలేటిక్స్ అసోసియేషన్ ద్వారా కడలూరు మరియు విశాఖపట్నం, మచిలీపట్నం, లక్నో, త్రివేంద్రం, మంగళూరు, రామాయపట్నం, గుడివాడ, ఉడిపి ముంబై, రాజస్థాన్ జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి 10 జాతీయ స్థాయిలో ఆడడం జరిగినది స్పోర్ట్స్ లో కూడా తన సత్తాను సాటి జిల్లాకు మంచి పేరును కీర్తి గడిస్తున్నాడు. మల్లికార్జున యొక్క విజయాలను గుర్తిరిగి 2014లో గూడూరు డివిజన్ కి సంబంధించి మాల మహానాడు అధ్యక్షుడిగా కల్లూరి చంగయ్య రాష్ట్ర అధ్యక్షులు వారు మల్లికార్జున మీద ఉన్న నమ్మకంతో అన్ని కులాల వారికి సమాన ప్రాతిపదిక న్యాయం చేయగలరని చిత్త శుద్ధితో తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తాడని నమ్మకముతో పదవిని ఇవ్వడమైనది అప్పటినుంచి జిల్లాల పర్యటనల ద్వారా ఉద్యమాలు చేపడుతూ త్రికరణ శుద్ధితో పేద ప్రజలకు మీ వెంట నేనున్నాను అంటూ ప్రజలకు భరోసా కల్పించేవాడు. పోతుగుంట మస్తానయ్య బుజ్జమ్మ మొదటి సంతానం మల్లికార్జున రావు ఒకటో తారీకు జూలై నెల 1975 లో చిల్లకూరు గ్రామంలో జన్మించారు హరిజన కులమునకు చెందిన నిరుపేద కుటుంబం పేద కుటుంబంలో జన్మించటం వలన మరియు నిరుపేద కుటుంబం కావటం కావటం వలన చిన్నతనం నుంచి కష్టపడి పని చేయటం నేర్చుకున్నాడు. చిన్నతనములోనే తండ్రి తో పాటు పనులు చేయడం ప్రారంభించాడు. టెన్త్ క్లాస్ వరకు గురుకుల పాఠశాలలో చదివి మల్లం కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వెంటనే ఐటిఐ ఫిట్టర్ నెల్లూరు కాలేజీ నందు పూర్తిచేసి నందు పూర్తిచేసి నందు పూర్తిచేసి వెనువెంటనే నాయుడుపేట సబ్ డివిజన్ ఆర్డబ్ల్యూఎస్ లో పెళకురు మండలం నందు బోరు మెకానికల్ గా 2001 వ సంవత్సరంలో చేరటమైనది, అదే సంవత్సరంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో నాయుడుపేట డిగ్రీ కాలేజ్ నందు బిఎ కోర్సులో చేరడమైనది 2003 వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలో బోరు మెకానికల్ గా చేరడమైనది అదే సంవత్సరం బి ఏ కోర్సు పూర్తి చేయడమైనది మనుబోలు మండలంలో సిరుద్యోగం చేస్తూ 2004లో ఎస్ వి యూనివర్సిటీ తిరుపతిలో డిస్టెన్స్ లో ఎంఏ అనిలా చారడమైనది 2006 సంవత్సరానికి కోర్సు పూర్తి చేయడమైనది 7%ష్ఠ% క్లాస్ చదివేటప్పుడు కామన్ ఎగ్జామినేషన్ ఫీజు తోటి విద్యార్థులు ఇద్దరికీ తల్లులు లేని కారణంగా ఆ ఇద్దరు ఫ్రెండ్స్ కి 80 రూపాయలు ఫీజును చెల్లించడమైనది. అప్పుడే ఒక నిర్ణయానికి రావడం అయినది. పేదవారికి సహాయ సహకారాలు అందించాలి సహకారాలందించాలి అనే దృఢ

నిశ్చయముతో కుటుంబ బాధ్యలతోపాటు విద్యాభ్యాసం మరియు నిరుద్యోగం చేస్తూ మండలాల్లో చదువు అర్ధాంతరంగా మానివేసిన పిల్లలను కలుసుకుని వారి యొక్క తల్లిదండ్రుల దగ్గరకు పోయి మీ బిడ్డల్ని చదివించాలని వారు. చదువుకుంటే కుటుంబంతో పాటు దేశానికి కూడా ఉపయోగకారిగా ఉంటారు. జిల్లా ప్రతి సేవా కార్యక్రమంలో వివరిస్తూ దూసుకెళ్తున్న పోతేగుంట మల్లికార్జున ప్రభుత్వం గుర్తించి ఆయన సేవలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఆనం, వేమిరెడ్డి

విశాలాంధ్ర-వరికుంటపాడు : పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో విపిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, బీద రవిచంద్ర, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి భాగ్యలక్ష్మి, నాదెండ్ల రమాదేవి, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆనం, వేమిరెడ్డి

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్రను మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహొత్సవ వేడు కలకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర పలువురు వరికుంటపాడు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-విడవలూరు : గ్రంథాలయం విడవలూరులో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పిల్లలకు కథలు చెప్పడం, పుస్తక సమీక్ష, డ్రాయింగ్, ఆటల పోటీలు పెట్టారు. ఈ వేసవిజ్ఞాన శిబిరాన్ని విడవలూరు గ్రామ ప్రజలు తమ పిల్లలను పంపించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని లైబ్రేరియన్ నిరూప కోరారు.

రామాలయంలో మన్నేటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని ఎస్టీ కాలనీ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆదివారం రాత్రి కమిటీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ స్థానికులు ఆయనను సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఈ ఆలయ అభివృద్ధికి స్థానికులుగా అన్ని కులాలకు సంబంధించి వారు కలిసి శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి మీరు అంత ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటే తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు వచ్చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. దానితో ఆలయం మరింతగా అభివృద్ధి చెందుతుందని నెల్లూరు పార్లమెంట్

సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకు వెళ్లి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు మన్నేటి వెంకటరెడ్డిని శాలవా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంతుజాని, మున్నా, గాజుల బాబు, గాజుల హర్షద్, సురేష్, అంకయ్య, జ్యోతి,అశోక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రిజర్వాయర్ నుంచి రెండో పంటకు నీటి విడుదల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా వున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా కోవూరు నియోజకవర్గ రైతాంగ నారుమళ్ల అవసరాల కోసం ఆమె కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లుఎత్తి ఈస్ట్రన్ ఛానల్ మరియు సదరన్ ఛానల్స్ కు నీళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల సందర్భముగా వరుణుడు కరుణించి వర్షం పడడం శుభ సూచకమన్నారు. గత సంవత్సరం కోవూరు నియోజకవర్గ రైతులు అధిక దిగుబడులు సాధించడం సంతోషంగా వుందన్నారు. గిట్టుబాటు ధరతో పాటు గతమెన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన 24 గంటలలోనే హమాలీ చార్జీలతో సహా రైతుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన 11 నెలల వ్యవధిలో కనిగిరి రిజర్వాయర్ నుంచి రెండు సార్లు నీళ్లు విడుదల చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కనిగిరి రిజర్వాయర్ లో ప్రస్తుతం 2. 7 టీఎంసీ ల నీళ్లు వున్నాయని రెండో పంటకు ఎటువంటి యిబ్బంది రాదన్నారు. ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘ అధ్యక్షులు పరస్పర సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కృషి చేయలన్నారు. నీటి వృధాని అరికట్టి నీళ్లు పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. దేవుడు అనుగ్రహంతో పంటలు బాగా పండి కోవూరు నియోజకవర్గ రైతులు సుభిక్షంగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇరిగేషన్ ఎఇ,డిఇ లు ఎన్ వెంకట ప్రసాద్, వై పెంచలయ్య, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, లలితమ్మతాళ్ల వైష్ణవి, చీర్ల ప్రసాద్, పలువురు నీటి సంఘ అధ్యక్షులు డైరెక్టర్లతో పాటు టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ,ఎంవి శేషయ్య,శివయ్యనాయుడు, యర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, సూరా శ్రీనివాసులు రెడ్డి ఏటూరి శివరామక్రిష్ణా రెడ్డి, మోర్ల మురళి,పటేల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోదండ రామస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పురోహితులు ఎమ్మెల్యేని పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువా పూల మాలతో సత్కరించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి పురోహితులు ఆశీర్వాదాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణు గోపాల్ రెడ్డి, మండల, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

జలదంకి వైసీపీలో ఇస్కా మదనుడికి సముచిత స్థానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జలదంకి మండల వైఎస్ఆర్సీపీ లో యువ నేత ఇస్కా మదన్మోహన్ రెడ్డి కి సముచిత స్థానం దక్కింది.జలదంకి మండల పార్టీ అధ్యక్షులు గా వైసిపి కేంద్ర కార్యాలయం మదన్ మోహన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉపాధ్యక్షులుగా కమ్మవారి పాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ నాయుడు, చిన్నక్రాక నాయకులు వట్టికాల బాలయ్య లు నియమితు లయ్యారు. కోశాధికారిగా గోపనపాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి, కార్యదర్శులు గా వేలమూరి చైతన్య రెడ్డి, పుచ్చకట్ల వెంకటేశ్వర్లు, వట్టికాల వరకుమారి, ఒంటేరు లక్ష్మీనరసారెడ్డి,గుమ్మడి రమేష్, కార్యవర్గ సభ్యులుగా తాటిపర్తి ఎలమందయ్య,ఆవుల చిన రాఘవరెడ్డి, వర్ధినేని మధుసూదన రావు,పులిమి రవీంద్రా రెడ్డి, డేగా సురేష్, గంగపట్ల యేసురత్నం, యల్లసిరి రవి,సానా శ్రీనివాసులు రెడ్డి,పులిమీ బాబుల్ రెడ్డి, గుమ్మలంపాటి సుబ్బారావు, ఆతిన శ్రీనివాసులు, దండా అనిల్ కుమార్ రెడ్డి, దేవరపల్లి శ్రీనివాసులు రెడ్డి, యారం రెడ్డి కృష్ణారెడ్డి, బడే వినయ్ కుమార్ రెడ్డి, గండు సంపూర్ణ, దేవండ్ల చెంచురామయ్యలు నియమితులయ్యారు.

దళిత రైతుల కళ సాకారం రైతులు హర్షం

విశాలాంధ్ర-విడవలూరు: కనిగిరి రిజర్వాయర్ నుండి రామన్నపాలెం రెడ్డిపాలెం మూడేగుంట మీదుగా వచ్చే సదరన్ ఛానల్ కాలువ చివరి పారుదల అయిన మల్నాధరావుపేట జాన్పేట దళితవాడక చెందిన చిన్న సన్న కారు రైతులు 27 ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్థాయి కాలువ పూడిక తీత పనులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా దళిత రైతులు మాట్లాడుతూ ఏళ్లుగా పూడిక తీయని సాయి కాలవను ఎమ్మెల్యే సహకారంతో చాలా సంతోషంగా ఉందన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆనం

విశాలాంధ్ర -వరికుంటపాడు : వరికుంటపాడులో వెలసిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, బీద రవిచంద్ర, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. వారందరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. స్వామి వారి చిత్రపటాలను, తీర్థప్రసాదాలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను మంజూరు చేయండి - రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండలం బొమ్మ వరం గ్రామపంచాయతీ అత్యంత కీలకమైనదని స్థానిక మండలం తెలుగుదేశం పార్టీ యువ నేత కే రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోమశిల లో విలేకరులతో మాట్లాడుతూ బొమ్మ వరం పంచాయతీలో ఎంతోమంది పేరున్న నాయకులు ఉన్నారు అలాగే చైతన్యవంతులు కూడా ఉన్నారని అన్నారు. ఈ గ్రామ పంచాయతీకి సమీపంలో వేల ఎకరాలు,సాగునీరు, త్రాగునీరు అందించే సోమశిల ఉత్తర కాలువ ఉన్నట్లు ఆయన అన్నారు. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయితీ ప్రజలకు సాగునీరు, త్రాగునీరుకు కష్టతరంగా మారిందని ఆయన అన్నారు. గ్రామానికి వచ్చిన ప్రతి నాయకుడు సోమశిల ఉత్తర కాలవ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా అంచనాలు తయారు తప్ప పట్టించుకునే నాథుడే లేరని అన్నారు. బొమ్మవరం గ్రామ పరిధిలోని నీటి ఎద్దడి నివారించేందుకు ఏ ప్రభుత్వం కూడా ఎలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయలేదు అన్నారు. ఈ గ్రామంలో మెట్టపైర్లు పండించడంలో జిల్లాలోని పేరు సంపాదించింది అన్నారు. ఎప్పుడు కష్టాన్ని నమ్ముకొని బతికే రైతన్నలు కన్నీరు చూస్తే ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఎంతోమంది పాలకులు మారుతున్న ఈ గ్రామపంచాయతీ పరిధిలోని నీటి కోసం అలమటిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పాడి పశువులు కలిగి ఉన్నారు అన్నారు. పశువులు కూడా నీటి కోసం అల్లాడుతున్నాయి అన్నారు. అసలే అంతంతరమాత్రాన వర్షాలు, దీనికి తోడు ఎండాకాలం కావడంతో బోర్లు కూడా అడుగంటుతున్నాయి అన్నారు. బోర్లు 300 నుంచి 400 అడుగులలో నీరు లభించేది, ప్రస్తుతం ఇప్పుడు 500 నుంచి 700 అడుగుల లోతు కైనా నీరు రాకపోవడం పరిస్థితి దారుణంగా ఉన్నది అన్నారు. రైతులు బోర్లు వేసినప్పుడు నీరు అందడం అన్నారు. సక్సెస్ రేట్ వన్ శాతం మాత్రమే అన్నారు. గతంలో ప్రస్తుత మంత్రి ప్రతిపాదనలో తీసుకోరావడం జరిగినది. కానీ అప్పటి ప్రభుత్వం చివరి సమయంలో ఈ ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోలేదు అన్నారు. బొమ్మ వరం చెరువుకు సమ్మర్ స్టోరేజ్ మంజూరు చేయించి న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నాం అన్నారు. మా గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజలు ఆనం కుటుంబానికి రుణపడి ఉంటామని వివరించారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

250 మంది రోగులకు ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని సివికె జూనియర్ కళాశాలలో ఆదివారం శ్రీ స్కంద ఆయుర్వే దిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు.చీఫ్ సర్జన్ శ్రీస్కంద ఆయుర్వేదాలయం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శేష సాయి,డాక్టర్ క్రితిక.ఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో డాక్టర్ కడివేటి లోకెష్ సర్జన్ ఆద్వ ర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈశిబిరాన్ని కోనా వెంకటేశ్వరావు-పద్మావతి వేంకటేశ్వరా ప్రెస్ చేతులు మీదుగా ప్రారంభించారు. డాక్టర్ కడివేటి లోకెష్ తండ్రి డాక్టర్ నారాయణ నేతృత్వంలో ప్రముఖ బెంగుళూరు వైద్యులు డాక్టర్ శేషసాయి బిఎఎంఎస్,ఎంఎస్, పి హెచ్,డిఫవస్పబీ డాక్టర్ కడి వేటి లోకేష్ బిఎఎంఎస్, న్యూరో మాస్క లోబీ డాక్టర్ సంజన బిఎఎం ఎస్ ఎండి, డాక్టర్ కౌశిక్ బిఎఎం ఎస్‌బీ డాక్టర్ మిత్తు బిఎఎంఎస్‌బీ డాక్టర్ భువనేశ్వరి బిఎఎంఎస్ పరీక్షలు నిర్వహించారు. 250 మంది రోగులకు జీర్ణం సంబంధించిన వ్యాధులు, పైల్స్, ఫిస్టూల్లా, హెర్నియా, కీళ్ళ నొప్పులు, డిస్క్ ప్రాబ్లమ్సను ఉచితంగా పరీక్షించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ మెడికల్ క్యాంప్‌లో శ్రీ స్కంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం,స్థానిక డాక్టర్లు కందుకూరు డాక్టర్ చంద్రశేఖర్:డాక్టర్ మస్తాన్ బాబు,డాక్టర్ వేణుగోపాల్‌బీ డాక్టర్ ఖాదర్ బాషాబీ గుండు రాఘవయ్య,ప్రెగడా ప్రసాద్,(తోసామ్)రమేష్, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి మాకు సహకరించిన అందరికి కడివేటి లోకేష్ అభినందనలు తెలిపారు.

రైతుల సంక్షేమం,జానపద కళల అభివృద్ధి కోరకు ఉడుపి ఆడమారు మఠం పీఠాధిపతి ఈషాప్రియ తీర్ధ స్వామీ పాదయాత్ర



విశాలాంధ్ర -రాపూరు: ఉడుపి ఆడ మారు మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఈషాప్రియ తీర్ధ స్వామిజీ వారు ధర్మ పరిరక్షణలో భాగముగా గోసం రక్షణ, గ్రామీణ చేతి వృత్తి వారి అభివృద్ధి, రైతుల సంక్షేమం, జాన పద కళల అభివృద్ధి కొరకు పాద యాత్రకు సంకల్పించారు. స్వామి వారి పాదయాత్రలో భాగంగా ఆది వారం రాత్ర రాపూరు పట్టణానికి విచ్చేసినారు. దామిశెట్టి శేఖర్‌గా గృహము విడిది చేసి పీఠపూజ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానం లో సోమవారం ఉదయం 9. 30 గం ల నుంచి 12.30 గంటల వరకు - పీఠ పూజ. అనంతరం స్వామి అనుగ్రహ భాషణం, కన్యాకా పరమేశ్వరి దేవస్థానంలో జరుగును,మధ్యాహ్నం ప్రకృతి వ్యవసాయదారులతో సమీక్ష నిర్వహిస్తారు.

హుస్సేన్ కుంటలో నిర్మాణాలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని హుస్సేన్ కుంటలో ప్రభుత్వ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమ నిర్మాణాలకు పూనుకున్నారు. హుస్సేన్ కుంటకు ఆనుకొని ఉన్న కట్ట వెంబడి ఉన్న పక్కా గృహాల వ్యక్తులు కాలువను పూడ్చివేసి భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భారీ వర్షాలు కురిస్తే ఈ కట్టడం వలన కట్ట తెగే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా దత్తాత్రేయస్వామి ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెంలోని చుండి గ్రామంలో మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి మాలలు ధరించిన దత్తాత్రేయ స్వాములు శనివారం చుండి అంకమ్మ తల్లి దేవాలయంలో కలిశాలు కట్టుకొని ప్రత్యేక ఉత్సవ పూజాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దత్తాత్రేయ మాల ధరించిన 25 మంది మాలదారులు మేళ తాలాల నడుమ బాణాచంచాతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, బంధువులు మాలదారులకు మాలలు వేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన హెడ్ కానిస్టేబుల్

విశాలాంధ్ర-కందుకూరు : ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో ఒక పేషెంట్ కి మేజర్ హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన ఓ-వి రక్తము అవసరమని తెలుసుకుని వెంటనే స్పందించిన బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యులు కందుకూరు సర్కిల్ ఆఫీస్ లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ నర్రా శంకర్రావు కందుకూరు పట్టణం సంతోష్ నగర్ లో గౌస్ మొహియుద్దీన్ తోటకి చెందిన షేక్ ఆజాద్ లు కందుకూరు నుండి ఒంగోలు వెళ్ళి రక్తదానం చేసారు. నర్రా శంకర్రావు షేక్ ఆజాద్ లు సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండి గతంలో కూడా చాలాసార్లు రక్తదానం చేసి చాలా మంది ప్రాణాలను కాపాడినారు. సరైన సమయంలో స్పందించి రక్తదానం చేసిన హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు మరియు షేక్ ఆజాద్ లకు పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు షేక్ ఆజాద్ ల సేవా దృక్పథం అభినందనీయం అని అన్నారు.కందుకూరు పట్టణంలో రోజురోజుకి రక్తదాతలు గణనీయంగా పెరగటం సంతోషకరమన్నారు.ఈ ఎండాకాలంలో ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్త కొరతను తీర్చాలని ఆకాంక్షించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు : వేసవికాలం దృష్ట్యా ప్రజల కొరకు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పామూరు రోడ్ ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజల కోసం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేయాలని పట్టణ పార్టీ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. చలివేంద్రం ప్రారంభించిన తర్వాత మజ్జిగను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర అత్తంటి శ్రీహరి నాయుడు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చీదెళ్ల వేణు, పున్నం వీరాస్వామి, మేడ మల్లికార్జున, ఉన్నం కొండలరావు, పీలా శ్రీను, ముప్పవరపు వేణు అత్తింటి శివకృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.